ప్రజాశక్తి

Vol. 2, no. 90

(Apr. 5, 1947)

బెజవాడ, 1947

Prajāśakti

Vol. 2, no. 90

(Apr. 5, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

బ్రిటిష్ అధీన జర్మనీలో ఆహార సంక్షోభం

హాంబర్గు, ఏప్రిల్ 3

ఈవేళ రూర్ బొగ్గుగనుల్లోని కార్మికులందరూ 24 గంటలు జనరల్ సమ్మె చేశారు. ఇతర పరిశ్రమల క్కూడా సమ్మె వ్యాపించింది. దిగువ రైన్ రాష్ట్రంలో మేయర్ జిల్లాలోని ఖారీ పరిశ్రమలన్నీ ఆగిపోయాయి. క్రివ్వు ఫ్యాక్టరీల్లో అంతా సమ్మె చేశారు.

ఆహార సప్లయి, నాజీ నిర్మూలన విషయంలో బ్రిటన్ అనుసరిస్తున్న విధానాన్ని సమ్మెదారులు ఖండించారు.

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 5–4–47 శనివారం [సంచిక 90

జిన్నా - వైస్రాయి సమావేశం

రేపు జరుగుతుంది

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

అఖిలభారత ముస్లింలీగ్ అధ్యక్షులు జనాబ్ జిన్నా వైస్రాయి ఆహ్వానంమీద సంప్రతింపులకై నేడు న్యూఢిల్లీ వచ్చారు. లియాఖతాలీఖాన్ వగైరాలు ఆయనకు స్వాగత మిచ్చారు.

రేపటిరోజున వైస్రాయితో జిన్నా సంప్రదిస్తారు.

'పాకిస్తాన్ ప్రాతిపదికపై రాజీకుదరదు'

'సంస్థానాధిపతులకు సర్వస్వతంత్ర హక్కులేవు'

సర్దార్ పటేల్ ప్రకటన

వ్యాపారులకు అభయం, కార్మికులపై ఆగ్రహం

అలహాబాద్, ఏప్రిల్ 4

ఈ రోజు సాయంత్రం బహిరంగసభలో సర్దార్ పటేల్ ఇలా ఉపన్యసించాడు:

"పాకిస్తాన్ సిద్ధాంత మొకవివాదం. పాకిస్తాన్ న్యాయంగా సాధించాలిగాని, కత్తులు కటార్లతోకాదు. పాకిస్తాన్ అఖండ హిందూస్తాన్ ప్రాతిపదికలపై సంధి ఏర్పడదు. విబుధ్ధమైన రాజీ అంటే ఆయుధ ప్రయోగాన్ని వదిలి పెట్టాలి.

"ఈ సమస్యను పరిష్కరించడానికి విశ్వాసికమైన సంస్థలున్నవి. అలాటి విశ్వాసిక మధ్యవర్తులకు పాకిస్తాన్ సమస్యను వదిలిపెట్టేట్టుంటే రాజీ పత్రంలో సంతకం చేయడానికి కాంగ్రెస్ సిద్ధంగా వుంది.

"కాంగ్రెస్ ప్రతినిధులను కలుసుకునేందుకు మీరు ప్రతినిధులను పంపవలసిందని కోరాము. ఒక పరిష్కారం కుదుర్చుకోవాలనే అలా కోరాము. ఏ అక్రమ పద్ధతిగాని కాంగ్రెస్ లొంగిపోదు. మీరు చెప్పిందానికల్లా కాంగ్రెస్ తల ఒగ్గాలంటే అలాంటి రాజీకి అర్థంలేదు.

"భారతదేశం నేడొకవిప్లవదశలోవున్నది. ఎంతో బాధలకు, త్యాగాలకు లోనై స్వతంత్రాన్ని సాధించుకున్నది. కాంగ్రెస్ ఆశయ సన్నిహితమైనది. స్వతంత్రదేశ బాధ్యతలను మనం గుర్తించాలి. బ్రిటన్ వెళ్ళిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఇందుతో పెద్ద బాధ్యత మనపైబడింది.

దేశంలోని అధ్వాన్న స్థితి

"నేడు జరుగుతున్న సంఘటనలు మనం స్వతంత్రాన్ని కాపాడుకోగలమా అన్న అనుమానాన్ని రేకెత్తిస్తున్నాయి. అధికారం లాక్కునేందుకు పోరాటం సాగింది మనలో పరస్పర విభేదాలు కలిగాయి.

"బ్రిటన్‌నుండి అధికారం తీసుకునేందుకు సిద్ధపడడానికి బదులు మనలో మనం కొట్టుకుంటున్నాము. ఇందువల్ల కష్ట స్థితి ఏర్పడగలదు. యుద్ధంమూలంగా నైతిక పతన మేర్పడింది స్వార్థం, అసత్యం, అధికారాల దోపిడీ ప్రతచోటా పెరిగిపోయింది. తిండీ బట్టా లేనివారిని దొంగ నిలవచేసినవారు గమనించడంలేదు. పేదల దోచి డబ్బు సంపాదించాలని ప్రతివాడూ ప్రపంచమంతటా చూస్తున్నారు నేడున్న స్థితి ఇది.

"భారతదేశ శాంతి ప్రపంచశాంతికి అవసరం. బ్రిటన్ వెళ్ళిపోతున్నది. సామ్రాజ్యపు రోజులు గతించాయి. బ్రిటన్ అధికార్లలో చూపుతున్న ధైర్యాన్ని, రాజనీతిని అభినందించాలి.

"కాంగ్రెస్‌లో వివిధ గ్రూపులు ఏర్పడుతున్నవి. స్వతంత్రాశయం నెరవేరింది కాబట్టి మిగత వ్యవహారాలకు యువకులకు అప్పగించాలని వర్కింగుకమిటీ చూస్తున్నది. ఇదంత సులువైనపనికాదు. రెండు వందల ఏండ్లుగా భారతదేశం బానిసతనంలో బాధపడింది. ప్రతివానికీ అధికారవాంఛ ... [illegible] ... వాటు సంస్థానాధిపతులూ కదిలారు.

"కొన్ని పార్టీలు రష్యాపద్ధతిలో విప్లవానికి తగిన పరిస్థితులు ఏర్పరచాలని చూస్తున్నారు. సోవియట్ పద్ధతిలో సభ్యతను ఏర్పరచడానికి చూస్తున్నారు." అని కమ్యూనిస్టుపార్టీ దురభిప్రాయం కలిగించాలని పటేల్ ప్రయత్నించాడు.

వ్యాపారస్తులకు అభయం కార్మికులపై కోపం

"గుజరాత్‌వారు తెలివైనవారు నిదానస్తులు పేదవారినిదోచి ఎక్కువ డబ్బుకూడ బెట్టరాదు భవిష్యత్తులో కావలసినంత సంపాదించుకోవచ్చును. వచ్చే యాభై ఏళ్ళలో వ్యాపారానికి సంపూర్ణమైన అవకాశం ముంటుంది.

"నేడు కార్మికులు హఠాత్తుగా సమ్మెలు చేస్తున్నారు. అన్నికోరవగాడున్న ఈరోజుల్లో సమ్మెలు చేయడంతప్పు కార్మిక నాయకత్వం కోసం పోటీ సాగుతున్నది. ఎక్కడజూచినా సమ్మెలు రేపుతున్నారు. దేశదుస్థితిలో ఉత్పత్తి ఎక్కువచేయాలని కార్మికులు గుర్తించడంలేదు.

"యజమానికూడ కార్మికునితో ఉత్పత్తిని పెంచడానికి సహకరించాలి. కంట్రోలు తొలగించాలని అందరూ అంటున్నారు. ఆ సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నది కాంగ్రెస్‌పై అసంతృప్తి బయలుదేరింది. ప్రజలకు తిండిబట్ట చేకూర్చలేదని అంటున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ఎక్కువచేయలేకున్నా రాష్ట్రాలలో కాంగ్రెస్‌వారు ప్రజాభిప్రాయాన్ని గమనిస్తున్నారు.

వయోజన వోటింగుకు నిరాకరణ

"రాష్ట్రాలలో అంబడి మూలంగా కాంగ్రెస్ మంత్రులు తొలగి పోవలసివస్తుంది. గవర్నరు రాజ్యాలు ఏర్పడుతాయి. పంజాబులో ఏర్పడిన స్థితి రాకుండా చూడాలి. ఏమైనా సమర్థంగా ప్రభుత్వం నడపగలిగేవారుంటే కాంగ్రెస్ మంత్రులు రాజీనివ్వడానికి సిద్ధంగా వున్నారు. ప్రజా విశ్వాసం చూరగొన్నవారు అధికారం స్వీకరించగలిగితే దేశంలో వయోజన వోటింగు హక్కు ఏర్పడుతుంది. కాని నేడు అలాంటివారు తగినంతమంది లేరు. సివిల్ సర్వీస్ పడిపోతున్నది. రాయబారులుగా మనుష్యులు కావాలి. స్వతంత్రంకోసం జైళ్లకు పోవడమే యోగ్యతగా కలవారు ఇందుకు తగరు.

"నేడు దేశంలో శివమెత్తినట్టున్నది. ఆయుధాలు అంతర్యుద్ధానికి తయారు చేస్తున్నారు. అవి పిల్లలపైన, స్త్రీలపైన, ముసలివారిపైన ఉపయోగిస్తారు. కాబట్టి అవి వీరుల ఆయుధాలు కావు. మీరు పంజాబులో అధికారమాక్రమించి పాకిస్తాన్ సాధించాలని చూస్తున్నది అది మలభంకాదు.

సంస్థానాధిపతులకు సర్వ స్వతంత్రాధికారాలురావు

"అట్లీ ప్రకటనతర్వాత భారత సంస్థానాధిపతులకొక వివాదాంశం బయలుదేరింది ... సంస్థానాలు స్వతంత్రమైపోతాయని తిరువాంకూరు దివాను ప్రకటించాడు. ఇలా అయితే భారత రాజకీయాలేమవుతాయి. సంస్థానాధిపతులు ప్రత్యేకించి ఉండలేరు. రాజ్యాంగ సభలో చేరకుండా ఉండిపోజాలరు. బ్రిటిష్ ఇండియాలోని హిందూ ముస్లిం విభేదాలను తమ స్వార్థాని ఉపయోగించుకోవడం సంస్థానాధిపతులకు ఆత్మహత్యాకరం. సర్వ స్వతంత్రాధికారాలు స్థాపించుకుంటామనుకోవడం పరేంద్రుల పొరపాటు. బ్రిటిష్ విడిచిపెట్టే సార్వభౌమాధికారాలు వీరికిరావు

ప్రజలదే స్వతంత్రాధికారం

"సర్వ స్వతంత్ర హక్కు ప్రజలదే. సంస్థానాధిపతులు బ్రిటిష్ ఇండియాలోని అభ్యుదయశక్తులలో చేరాలి. తమ హక్కులకు పోరాడాలి. ప్రజానుమతితో దక్కన్ యూనియన్ ఏర్పడి రాజ్యాంగసభలో చేరనిర్ణయించింది. అందుకుస్వాగతమిస్తున్నాము.

"బొంబాయిలో నరేంద్రమండలి ఒక తీర్మానంచేసింది. రాజకీయతంత్ర భాషలో జాగ్రత్తగా అందులోని పదాలుకూర్చారు. వారికి దేశశాంతి, ఐక్యత ఇష్టమయితే భావి భారత నిర్మాణకార్యక్రమంలో పాల్గొనాలి

సమ్మెలు తెస్తున్న కాంగ్రెసు వారిపై అలుక

"కాంగ్రెస్ సంస్థా నిర్మాణం దుర్బలపడుతున్నది. కలకత్తా ట్రాంవే కార్మికుల సమ్మెను ఆపలేకపోయింది: బొంబాయి కాంగ్రెసువాదులు ట్రాంవే, బస్సుకార్మికుల సమ్మెను లేవదీశారు. స్థానికకాంగ్రెస్ దాని నాపలేకపోయింది. అలాంటి వైఖరి దేశాభివృద్ధికినష్టం రాజీకి వీలుండగా కాంగ్రెస్ బలం ఇలావెచ్చింపబడుతున్నది. బీహారులో కూడ కాంగ్రెస్‌వాదులే కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మె పోలీసుసమ్మె చేయించారు. ఇవన్నీ అరాచకాన్ని రేపుతున్నవి, అది బానిసత్వానికి దారితీస్తుంది. బ్రిటన్‌పోతే ఇంకొకడు మనపైకూచుంటాడు"

పాకిస్తాన్‌రానిది ముస్లిములు ఒప్పుకోరు

ఫిరోజ్‌ఖాన్‌నూన్ ప్రకటన

లాహోరు, ఏప్రెల్ 3

మాలిక్ ఫిరోజ్‌ఖాన్‌నూన్ అ. ప్రె. విలేఖరితో ఇలా చెప్పాడు:

"ముస్లిం మెజారిటీ రాష్ట్రాలతో ఏర్పడిన సర్వస్వతంత్ర పాకిస్తాన్ ఏర్పడితేతప్ప ఇంకేందుతోనూ ముస్లిములు సంతృప్తి చెందరు. బ్రిటిష్ ప్రభుత్వ ప్రకటనలను, అవార్డులను దాటిపోయ్యాము. దేశంలో పొంగివస్తున్న రాజకీయ పద్ధతిలో ఆ ప్రకటనలన్నీ పాతబడిపోయ్యాయి. పదేళ్ళకాలం వరకు పరిమితమైన కేంద్రప్రభుత్వం ఏర్పడ్డం కూడ సాధ్యమని మేము భావించడంలేదు.

సమ్మెల నిషేధానికి మద్రాస్ ప్రభుత్వాచర్య

కార్మికతగాయిదాల చట్టంక్రింద ప్రకటన

మద్రాస్, ఏప్రియల్ 3

కేంద్ర అసెంబ్లీలో ఈ మధ్యనే ప్యాసైన కార్మికతగాయిదాల చట్టంక్రింద మద్రాసు ప్రభుత్వం మోటారు రవాణాను, బట్టల పరిశ్రమను "అత్యవసర పరిశ్రమశాఖలు"గా ప్రకటించింది.

అత్యవసర శాఖలని ప్రకటించబడిన పరిశ్రమలలో సమ్మెచేయడానికి విపరీతమైన ఆటంకాలుంటాయి. యజమానులకు మద్దతుగా సాయుధపోలీసులనిచ్చికూడా సాధించలేని పనిని, మద్రాసు ప్రభుత్వం ఈ చట్టం ద్వారా సాధించ ప్రయత్నిస్తూంది.

గాంధీ వైస్రాయి సమావేశం

బ్రిటిష్ ప్రణాళిక అమలుపరచడం, యూనియన్ నిర్మాణంగూర్చి చర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

గాంధీజీ ఈరోజు వైస్రాయితో నాలుగోసారి సంప్రతించారు. ఇంకొక నాలుగైదు రోజులు ఢిల్లీలోనే ఉండాలని నిర్ణయించారు. వర్కింగుకమిటీ సభ్యులు గాంధీజీని కలుసుకొని ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

గాంధీ - వైస్రాయి చర్చలు స్థూలంగా అన్నిటినిగూర్చి సాగుతున్నవని, వానిని రాయబారాలు అనడానికి వీల్లేదని కొందరంటున్నారు. అట్లీ ప్రకటన అమలు జరపడ మెలాగు అనేదే ప్రధానంగా ఉంది కాబట్టి తాత్కాలిక ప్రభుత్వంలో లీగు తగాదాకు ఈ చర్చలకు సంబంధంలేదు.

రేపు జిన్నా - వైస్రాయి

జనాబ్ జిన్నా రేపు మధ్యాహ్నం లేక సాయంత్రం వైస్రాయిని కలుసుకోవచ్చును. రాజ్యాంగసభ త్వరలో సమావేశంకానున్నది కనుక జిన్నా - వైస్రాయి సమావేశానికి ప్రాముఖ్యత ఉన్నది.

చర్చల ధోరణిపై ఊహలు

గాంధీ, వైస్రాయి సంప్రతింపుల వైఖరిని గూర్చి అ. ప్రె. విలేఖరి ఇలా వ్రాశాడు: బ్రిటిష్ ప్రణాళికను అమలు జరపాలి అందుకు దేశంలోని తగాదాలు ఆటంకం కాగూడదు. ప్రధాన పార్టీలకు విభేదాలున్నాయన్న సాకుతో ఆలస్యం చేయరాదు రాజ్యాంగసభలో చేరి చట్టం తయారుచేసి ప్రాంతాలకు సంస్థానాలకు ఆ రాజ్యాంగ చట్టం అనువర్తించాలి. పంజాబు, బెంగాలు రాష్ట్ర విభజన జరగాలి. ఇక యూనియన్‌లో చేరకుండావుండే ప్రాంతాలసంగతి ప్రత్యేకంగా ఆలోచించాలి. కాని ఈ సమస్య యూనియన్ స్థాపనకు ఆటంకం కారాదు.

ఈ విషయాలు జిన్నా వైస్రాయి సమావేశం తర్వాత మరికొంత తేటతెల్లం కావచ్చును.

ఇక తాత్కాలిక ప్రభుత్వానికి ఇవ్వవలసిన అధికారం ఇవ్వాలనే కాంగ్రెస్‌వాదనను తాత్కాలిక ప్రభుత్వంలోని కాంగ్రెస్‌సభ్యులు వేరుగా వైస్రాయితో చర్చిస్తారని అ. ప్రె. విలేఖరి రాస్తున్నారు.

షారీర్—వైస్రాయి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రియల్

ఇండొనీషియా ప్రధాని షారీర్ వైస్రాయిని ఏప్రియల్ 5 వ తేదీ విందులో కలుసుకొని సంప్రతిస్తారు.

బ్రిటిష్ – ఇండియా మిలిటరీసంధి

లండన్, ఏప్రియల్ 3

బ్రిటన్ అధికారం అప్పగించిన తర్వాత "బ్రిటిష్ ప్రభుత్వాన్ని సన్నిహిత మిత్రదేశంగాచూస్తూ, ఇండియా రక్షణ దండయాత్రలలో మిలిటరీ సంధిచేసుకుంటుంది" అని ఒక కాంగ్రెసు నాయకుడు చెప్పినట్లు భారతదేశపత్రికఒకటి వ్రాసింది. దీనిపై అధికారవర్గాలు ఆసక్తి కనబరుస్తున్నారని రాయిటర్ రాజకీయవిలేఖరి వ్రాశాడు.

అధికారులు మౌనం వహించుతున్నారు. ప్రపంచ వ్యవహారాలలో బ్రిటిష్‌తో చేరాలని ఇండియా వాంఛిస్తున్నదట

తొలినుంచీ భారతదేశానికి అధికార మప్పగిస్తామని తియ్యని మాటలుచెప్పి పెట్టుబడి ద్వారాను, సైనిక ఒడంబడికలద్వారాను భారతదేశాన్ని తన గుప్పిట పెట్టుకోవాలని బ్రిటన్ చూస్తున్నది. అంతర్జాతీయంగా అభివృద్ధినిరోధక సామ్రాజ్యవాద రాజకీయాలలో ఇండియాను ఇంతవరకు తోకగాపెట్టుకుంది. ఇకమీదా అదేచేయాలని వారికోరిక.

ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ నాయకులిలా ప్రకటించడం వారి రాజీధోరణిని మరింత నగ్నంగా ప్రదర్శిస్తున్నది. సామ్రాజ్యవాద వ్యతిరేక అభ్యుదయశక్తులతో కలిసి పనిచేయవలసిన స్వతంత్ర భారతాన్ని ఇలా సామ్రాజ్యవాద కిరాతక చర్యలలో భాగంగా చేయాలనుకోడంకంటే ఘోరపతనావస్థ వేరేఉండదు.

ఇలాంటి నీచస్థితికి భారతప్రజానీక మెన్నటికి అంగీకరించదు. బ్రిటిష్ ప్రణాళికవలలో పడిపోయినవారింకా పెద్దఅఘాతంలో పడిపోతున్నారు. వారికళ్ళు తెరిపించవలసిన బాధ్యత ప్రజాతంత్ర ప్రియులపై ఉన్నది.

"1948 జూన్‌లోగాదేశవిభజన, అందుతోపాటు సైన్యాన్ని ఆయుధసరికరాలను కూడ విభజించాలి. నేవను, ఆర్డినెన్సు ఫ్యాక్టరీలను హిందూస్థాన్ పాకిస్తాన్ క్రింద విభజించవలెనని స్వతంత్ర ప్రకటనకు అర్థంలేదు."

పంజాబును విభజించాలి

అకాలీ పార్టీ తీర్మానం

లాహోరు, ఏప్రిల్

ఇవ్వాళ లాహోరులో సర్దార్ స్వర్ణసింగ్ (సిక్కు పార్టీనాయకుడు) అధ్యక్షతన పంజాబు శాసనసభలోని పంథిక్ అకాలీపార్టీ సమావేశం జరిగింది. సమావేశానికి శాసనసభలోని పార్టీసభ్యులేగాక ప్రతినిధి పంథిక్ బోర్డు సభ్యులుకూడా ప్రత్యేక ఆహ్వానంపై హాజరయ్యారు.

పంజాబును రెండు రాష్ట్రాలుగా, విభజింపవలసింది గా కోరుతూ, ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

మరొక తీర్మానంలో పంజాబు పోలీసు ముస్లిమేతరులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వలేదని విమర్శించారు.

కాంగ్రెసుపార్టీ కార్యదర్శి ప్రకటన

లాహోరు, ఏప్రిల్

పంజాబు శాసనసభా కాంగ్రెసుపార్టీ కార్యదర్శి శ్రీ వీరేంద్ర ఒక పత్రికా ప్రకటన చేస్తూ పంజాబును ముస్లిం మెజారిటీ రాష్ట్రంగానూ, ముస్లిమేతర మెజారిటీ రాష్ట్రంగా విభాగించడమే శరణ్యమనియూ, ఆ ప్రతిపాదనకమీద ముస్లింలీగుతో సంప్రదింపులు జరపవలసిందిగా కోరారు

వీరేంద్ర తన ప్రకటనలో యింకా ఇలా అన్నారు.

"ముస్లింలీగును తనకు శాసనసభలో బలంతుందని బహాయిగా చెప్పుకోవచ్చు. కాని తమకు మంత్రివర్గం నిర్మించగల మెజారిటీ ఉన్నదని ఇంతవరకు గవర్నరు దగ్గర రుజువు చేసుకోలేక పోయారు. ఇంక ఏవిధమైన మెజారిటీ ఉందో బైటపెట్టడము అనవసరం.

"ఇటీవలజరిగిన దారుణాల అనుభవం తరువాత, లీగుమైనారిటీలకు న్యాయం చేస్తుందనే విశ్వాసం మాసిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు కుండా చేయడానికి శక్తివంచన లేకుండా ఒడ్డుతాం.

ప్రజాశక్తి

1947 ఏప్రియల్ 5 : శనివారం

సంస్థానాధిపతుల అర్థంలేని వాంఛలు

పరేంద్రమండలి స్థాయిసంఘం ఒకతీర్మానాన్ని చేసింది. బ్రిటన్ వెళ్లిపోతూనే సార్వభౌమాధికారాలన్నీ తమకే సంక్రమిస్తాయని, తమ సర్వ స్వతంత్ర హక్కులను గుర్తించి, తమతీర్మానాలకు లోబడిమాత్రమే రాజ్యాంగసభతో సమాధానం కుదుర్చుకోవాలని ఆ తీర్మానంలో ఉంది. అంతేకాదు. బ్రిటిష్ ప్రణాళికను ఖచ్చితంగా అమలు జరపాలనికూడ పేరు కోరారు.

భారతదేశం నలుమూలలా బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కీలక స్థానాలుగా సంస్థానాలు ఏర్పడినవి. మధ్యయుగపు నిరంకుశ ప్రభువుల ప్రజావాంఛను ఏమాత్రం గమనించక భూతపపాలన కొనసాగిస్తున్నారు. వీరి అస్తిత్వానికి బ్రిటిష్ ఫిరంగులు బలంతప్ప మరేవొక్క బలమూలేదు.

భారతదేశాన్ని ముక్కలు ముక్కలుచేసి ప్రజావైక్యతను భగ్నంచేసి తమ పైతెత్తనం కొనసాగించుకోవాలన్న పరమోద్దేశంతోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదులు తమ ప్రణాళికను తయారుచేశారు. దానిపై వ్యాఖ్యానాలు, అవార్డులు ప్రకటించారు. వీనిద్వారా ఏ రాష్ట్రానికా రాష్ట్రం, ఏ సంస్థానానికా సంస్థానం స్వతంత్రంగా అని తేల్చారు. ఇలా చీల్చి పాలించాలని దేశాన్నిపగులబెట్టాలని బ్రిటిష్ వన్నాగం.

ఆ ప్రణాళికను కాంగ్రెస్ నాయకులు అంగీకరించారు. ఎలాగో రాజీ పడాలన్న ఆదుర్దాతో ప్రజావుద్యమ ఏ కైక వాంఛను వీళ్ళు వదిలారు.

అట్లీ అవార్డుతో దేశంలో అగ్నిరగుల్కొంది. ఏ రాష్ట్రానికా రాష్ట్రమన్న మాటతో పంజాబులో అంతర్యుద్ధం అమాయిక ప్రజలెందరినో బలిగొన్నది. ఏ సంస్థానానికా సంస్థానమనే మాటతో పరేంద్రమండలి విర్రవిగినింది.

సంస్థాన ప్రజామండలి ఖచ్చితంగా తమ ప్రతినిధులే రాజ్యాంగసభకు వెళ్ళాలని తీర్మానించింది. అందుకు విరుద్ధంగా చేసుకునే రాజీలకు తాము బాధ్యులం కామని ప్రకటించింది. కాని కాంగ్రెస్‌నాయకులు వీరి కోర్కెలను త్రోసిపుచ్చి నిరంకుశ ప్రభువు లేర్పరచిన రాయబారకమిటీ 'బేరసగం' ప్రతినిధులన్న రాజీ కుదుర్చుకున్నారు. ఇందుతో పరేంద్రమండలి ప్రథమ విజయం సంపాదించింది.

తిరిగి ఇప్పుడు తమ ప్రధాన హక్కులంటూ నిరంకుశ రాక్షస పాలనకు స్వేచ్ఛ కావాలని మరొక కోరికను ప్రకటించింది. సామ్రాజ్యవాదులతో తాము ప్రత్యేక సంధి చేసుకోవడానికి, ఆంతరంగిక పాలనలో తమ ఇష్టవచ్చినట్లు ప్రవర్తించడానికి వీలున్నదంటోంది. వీరికెక్కడా ప్రజలే కనిపించడం లేదు.

కాని ఈ పరేంద్రమండలి బ్రిటిష్‌కుట్రలో ఒకభాగం కాబట్టి వారితీర్మానాలను మనం అర్థం చేసుకోవచ్చు. మరి కాంగ్రెస్ నాయకుల మాట ఏమిటి? సంస్థాన ప్రజావాంఛలనే గమనించక ఈ సామ్రాజ్యవాద దాసులతోనేనా వీరు సంధిపత్రాలలో సంతకాలు చేయవలసినది?

భారతదేశం స్వతంత్ర ప్రజాస్వామ్యమంటూ ప్రకటించిన ఆశయమేమైపోయింది? భాష, సంస్కృతి ఏమాత్రం లెక్కించకుండా ఏర్పరచిన ఈ రాష్ట్ర విభజనకుతోడు ఈ సంస్థానాల అస్తవ్యస్తపు సరిహద్దులలో విలువ కోతలకు, ఎడ్డకోతలకు గురి అయిన ప్రజాకోటికి సమైక్యత నెలా సెంకొలుపారు?

పరేంద్రమండలి దుర్మార్గాలను నిరాకరించాలి. అక్కడి ప్రజాపీఠంతో వారి ఇష్టాను సారం ఏర్పడిన ప్రజా ప్రభుత్వాలతో మాత్రమే సంప్రతిస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించాలి. ఈ సామ్రాజ్యవాద పైపెత్తనాలను స్వతంత్ర భారతానికి ప్రక్కలోని బల్లెంగా భావించాలి.

సంస్థాన ప్రజల ఆకాంక్షను లెక్కించక, వారు దాచుకోపిన రక్తాన్ని, వారొసరించిన బలిదానాన్ని మరచిపోవడం ప్రజా ఉద్యమాలకు, స్వతంత్ర పోరాటానికి తీరని కళంకంకాగలదు. దేశంలోని అయిదోభాగం ప్రజల సంగతే మరచిపోవడం, వారిని మట్టి బొమ్మలుగా చూడటం ఏమాత్రం ప్రజాబలంలేని పరేంద్రులతో రాజీకి దిగడం ప్రజాతంత్ర సూత్రాలన్నింటికీ విరుద్ధం. భారత ప్రజాస్వామ్య ప్రభుత్వ నిర్మాణానికిది మార్గంకాదు.

గుంటూరు మెటల్ ప్రెస్ లాకౌట్

ప్రభుత్వ తీర్పుకు ధిక్కారం

గుంటూరు, మార్చి 27

గుంటూరు టిన్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి పి. లక్ష్మణరావుగారిలా ప్రకటిస్తున్నారు :

మెటల్ ప్రెస్ వర్కర్స్ యజమాని ఒకే పనికి వేరువేరు జీతాలు యిస్తున్నాడు. అట్లుచేస్తే బెంగాలీ కార్మికులకు తప్ప మిగతా కార్మికులకు జీతంలో కోత కోయుచున్నారు. బెంగాలీ కార్మికులకు ఫ్యాక్టరీ ఏరియాలో కాపురముండుటకు షెడ్డువేయించారు. కార్మికులలో చీలికలు పెట్టి నాటకం ఆడుతూవుండేవారు. ఫ్యాక్టరీ యాక్టు ప్రకారం కార్మికుల కివ్వవలసిన కనీస వసుపాయాలైనా యివ్వడంలేదు.

ఐక్య కార్మిక శక్తిని విచ్ఛిన్నం చేయాలని 6-10-46 న 25 మంది కార్మికులను పనినుండి తొలగించి ప్రెస్ మూసివేయడం జరిగింది. డిప్యూటీ కలెక్టరు విచారించి కార్మికులందరినీ పెట్టుకొనవలసిందిగా తీర్పు యివ్వటం జరిగింది. తదుపరి లేబర్ కమిషనరు మధ్యవర్తిత్వం వద్ద లాకౌట్ రోజులకు జీతంఇచ్చేదని అంగీకరించటం జరిగింది. 4 మాసముల పాటు, కార్మికులు లాకౌటుచేసిన రోజులకు జీతం యివ్వవలసిందిగా ఆందోళనచేస్తూ వచ్చారు. కాని యజమాని పెడచెవినిబెట్టాడు.

7-12-46 న (1) యజమానులు టిన్ వర్కర్సు యూనియన్‌ను గుర్తించాలనీ (2) 60% జీతం పెంపుదలకు (3) కాకినాడ కార్మికులకు యిండ్లసౌకర్యాలు (4) లాకౌటు చేసిన వారంరోజులకు జీతం (5) కార్మికులందరినీ నెలజీతం పద్ధతిపై ఏర్పరచాలనీ, శనివారం శలవురోజులకు మినహాయింపు వుండకూడదనీ యజమానులకు టిన్ వర్కర్సు యూనియన్ విజ్ఞప్తిచేసింది. కాని లాభంలేకపోయింది ప్రతిపర్యాయం లేబరు కమీషనరు రావటం పోవటం మాత్రం జరిగింది. మెటల్‌ప్రెస్ యజమాని ఫ్యాక్టరీ కార్మికులకు యజమానులు యిచ్చినట్లు యిచ్చేదనని మాత్రం మాటయిస్తూ వచ్చాడు. 1947 జనవరినుండి ఫ్యాక్టరీ కార్మికులకు జీతం 33 1/3% పెంపుదల, 2 నెలల జీతం బోనసు, వారాంత సెలవుదినాలకు జీతం, యితర సౌకర్యాలు యివ్వబడ్డాయి. మరల యజమాని 12-2-47 న కార్మికులంతా తమ కోర్కెల విషయమై హెచ్చరించారు. అనాడే కార్మికులను తూలనాడి మిల్లు మూసి వేసెదనని చెప్పి ఆరోజుకూడ హాజరు వేయలేదు. పనిలేదనే మిషతో 27-2-47 న కంపెనీ నోటీసు అంటించి 5-3-47 నుండి కార్మికులందరినీ పనినుండి తొలగించి ప్రెస్‌ను మూసివేశారు.

ఈ కంపెనీలో పనిచేయుచున్న 40మంది కార్మిక కుటుంబాలు తిండిలేక నానాయిబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వానికి తెలియజేసినా యింతవరకు ఏ విధమైనచర్యా తీసుకొనలేదు. కార్మిక సంఘాలు, ప్రజాపీకం టిన్‌కార్మికుల న్యాయమైన కోర్కెలను బలపర్చి, మెటల్‌ప్రెస్ వర్కర్సు లిమిటెడ్ కంపెనీ యజమాని నిరంకుశ చర్యలను ఖండించవలెననీ, ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొనవలసిందిగాను కోరుచున్నాము.

నాగేశ్వరరాయ వర్ధంతి

ఏప్రిల్ 11 న

బెజవాడ, ఏప్రిల్ 1

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘ కార్యదర్శి చదలవాడ పిచ్చయ్యగారు యిలా ప్రకటిస్తున్నారు :

"ఆంధ్ర సాహిత్య అభ్యుదయానికి, సంస్కృతికి దోహదముగా గొల్పిన ఆంధ్ర జాతీయతకు, జాతీయ విజ్ఞానానికి అనేక విధాల కృషిచేసిన నాగేశ్వరరావుగారు ఆంధ్ర జాతికి చిరస్మరణీయులు.

"కనుక నాగేశ్వరరావుపంతులుగారి సవమ వర్ధంతిని యేప్రిల్ పదకొండవతేదీన ఆంధ్ర దేశమంతటా అభ్యుదయ రచయితలు, విజ్ఞ సాహితీపరులు, జాతీయాభిమానులు సహకారంతో అద్యుత్సవంగా జరపాలని కోరుతున్నాము.'

బెజవాడ స్టేషన్‌మాస్టర్ని ట్రాన్స్‌ఫర్ చేయాలి

రైల్వే అధికారికి కార్మికుల విజ్ఞప్తి

బెజవాడ, మార్చి 30

27 వ తేదీ జనరల్ మేనేజరు టీవ్ బెజవాడస్టేషన్‌కు తనిఖీవచ్చిన సందర్భంలో ట్రాఫిక్‌స్టాఫ్ స్టేషను మాస్టరుగారి అక్రమాలను వివరిస్తూ ఒక విజ్ఞప్తిని అందజేశారు.

స్టేషనుమాస్టరు విదేశీయుడు. తెలుగు రాదు. ఇంగ్లీషురాని మినిస్టీరియల్‌స్టాఫ్ తమ కష్టాలు ఏవి చెప్పుకోటానికి దగ్గరకువెళ్ళినా కస్సుమంటాడు. నోటికివచ్చినట్లు స్టాఫ్‌ను అగౌరవ పరుస్తాడు. 'గెటవుట్', 'నో', 'డాగ్స్' ఇవి వారికి బహు సామాన్యం. చెప్పేది అర్థంచేసుకోవటంలేదు. ఎంతఅవసరమున్నా సెలవు అడిగినా, ఇవ్వడు. సెలవు కొరకు స్టాఫ్ చాలా అవస్థపడుతున్నారు. రైల్వే డ్యూటీలుగూడ దొరగారికి సరిగా తెలియదు. అధికారంమాత్రంచలాయిస్తాడు. జిల్లా అధికార్లు (రైల్వే)తో ఇంటర్‌వ్యూ కొరకు అనుమతి ఇయ్యమని అడిగితే నిరాకరిస్తాడు. ఆయన దగ్గరవుండే గుమాస్తాకూడా కార్మికులను పీకించుకొని తింటాడు.

ఈ అక్రమాలను గురించి, ట్రాఫిక్‌స్టాఫ్ చాలా అలజడి చెందుతోంది. పై విషయాలనుగురించి నిష్పాక్షికమైన విచారణజరిపి, స్టేషన్‌మాస్టర్‌గారిని బెజవాడనుంచి ట్రాన్స్‌ఫర్ చేయమని స్టాఫ్ అంతా కోరుతున్నారు.

జనరల్ మానేజరు, కార్మికులు చెప్పేది అంతా విని, విచారణ చేయిస్తానని వాగ్దానం చేశారు.

ఇంజనీరింగ్ కంపెనీ యజమాని కుతంత్రాలు

కార్మికులపై పోలీసుల బెదరింపు

బెజవాడ, ఏప్రిల్ 2

బెజవాడ యూనివర్సల్ ఇంజనీరింగ్ కంపెనీ యజమాని, కార్మిక సంఘంలో పని చేస్తున్నారనే నెపంతో 8 మంది కార్మికులను మార్చి 27నుండి బర్తరఫుచేశాడు. అందువల్ల మరునాటినుండి కార్మికులు సమ్మెచేస్తున్నారు.

కన్సిలియేషన్ ఆఫీసరు యీ విషయమై 30 వ తేదీన విచారణ జరిపారు. మొదట కార్మికసంఘ ప్రతినిధి, విచారణలో పాల్గొనరాదన్నారు. కార్మికులు పట్టుబట్టిన తరవాత అంగీకరించక తప్పలేదు. యజమాని చిట్టూరి రామక్రిష్ణయ్య, తీసివేయబడిన కార్మికులు స్టోరురూము తెరిచారన్న ఆరోపణను, కన్సిలియేషన్ ఆఫీసరు విచారణజరుపలేదు. ఈ తగాదాను ఫ్యాక్టరీయిన్‌స్పెక్టరు వచ్చి తేల్చాలని చెప్పారు. తరువాత కార్మికులు కోరుతున్న జీతాలు, బోనసు, సెలవలు, ఇన్నులవిషయమై విచారణ జరిగింది. మొదట తానేమీ యివ్వలేనంటూ వాదించి, తరువాత ఆంధ్ర ఇంజనీరింగుకంపెనీలో ఇచ్చినట్లుగా యిస్తానని యజమాని అన్నాడు. కార్మికు లిందుకు అంగీకరించారు. కాని, యజమాని, తాను అన్యాయంగా పనినుండి తొలగించిన కార్మికులను తీసుకోనన్నాడు. మాటిమాటికి కన్సిలియేషన్ ఆఫీసరుకాళ్లు పట్టుకొనబోతూ, చాలానీచంగా ప్రవర్తించాడు. తీసివేసిన కార్మికులను పనిలోనికి తీసుకొనడానికి నిరాకరించినందున రాజీ చెడిపోయింది. యజమాని ప్రవర్తనకు ఆఫీసరు ఎదురుచెప్పలేడు. కార్మికులు పట్టుదలతో సమ్మెసాగిస్తున్నారు.

ఈ యజమానికి చెందిన ఆయిల్‌ఫ్యాక్టరీ కార్మికులు యీ సమ్మెకు సానుభూతిగా ఒన్నటినుండి సమ్మెచేస్తున్నారు.

సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి, యజమాని కార్మికులకు లంచాలు యివ్వజూపు తున్నాడు. ఒకేక నలుగురు దొంగకూలీలను ప్రవేశపెట్టాడు 4 గురు పోలీసులను తెచ్చి ఫ్యాక్టరీగేట్లకు కాపలాపెట్టాడు. వారు కార్మికులను బెదిరిస్తున్నారు. ఈ బెదిరింపులకు కార్మికులు లెక్కచేయకుండా, శాంతముగా సమ్మె సాగిస్తున్నారు.

చిలకలూరిపేట కార్మిక సహాయనిధి

రాష్ట్రపొగాకుకార్మికసంఘవిజ్ఞప్తి

గుంటూరు, మార్చి 31

రాష్ట్ర పొగాకుకార్మికసంఘం క్రింది ప్రకటన చేస్తోంది.

చిలకలూరిపేట పొగాకుకార్మికుల పోరాటము ఆంధ్రకార్మికులందరి పోరాటం. ఇది మన జీవనసమయం. సంఘటిత కార్మికోద్యమంపై సామ్రాజ్యవాద పోలీసులదాడిని ప్రతిఘటిస్తామని చాటండి. కార్మికుల కోర్కెలంగీకరించాలనీ, కాల్పులు చేసిన సబ్‌ఇన్‌స్పెక్టరును శిక్షించాలని, గాయపడిన వారికి నష్టపరిహారం ఇవ్వాలనీ, కాల్పులపై విచారణకమిటీని వేయాలని తీర్మానాలు, టెలిగ్రాములు ప్రభుత్వంపై గుప్పించండి. బ్రహ్మాండమైన ఆందోళన చేయండి.

వందలాది కార్మిక కుటుంబాలు పస్తులుంటున్నారు. వేయిచాచి తోటి కార్మికుల సహాయం అర్థిస్తున్నారు. ఆంధ్ర కార్మికులు, ప్రజలు తమబాధ్యతనుగుర్తించి విరివిగా విరాళాలు పంపాలి. విరాళాలు ఈ క్రింది అడ్రసుకుపంప ప్రార్థిస్తున్నాము.

టి. వి. క్రిష్ణ.

కార్యదర్శి, రాష్ట్ర పొగాకు కార్మికసంఘం, మెయిన్‌రోడ్, గుంటూరు.

పెదన బోర్డు ఆఫీసరు

అక్రమ చర్య

పెదన, మార్చి 31

పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరు 1946 ఆగస్టులో జరిగిన మునిసిపల్ వర్కర్సు సమ్మెలోపాల్గొన్నాడనేక్రోధంతో, ధనాని అప్పయ్య అనే స్వీపర్ (తూర్పుమని షిని) పనిమండి అన్యాయంగా తొలగించినాడు. అప్పయ్య తనకు జరిగిన అన్యాయాన్ని గురించి పంచాయితీబోర్డు ప్రెసిడెంటు కొపవం లింగరాజుగారికి చెప్పుకున్నాడు. పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారివద్దకు గ్రామపెద్దలను రాయబారములు పంపించారు. యేమియు ప్రయోజనం లేకపోయింది. బెజవాడ డిప్యూటీ యిన్‌స్పెక్టరు ఆఫ్ లోకల్ బోర్డ్సుకు కృష్ణాజిల్లా పంచాయితీ ఆఫీసరుగారికి తెలియపర్చుకున్నాడు. డిప్యూటీ యిన్‌స్పెక్టరుగారు అప్పయ్యకు పని యివ్వమని పంచాయతీ బోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారికి ఆర్డర్సు పంపించారు. పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరు అప్పయ్యకు పని యివ్వడానికి, ధనాని సుబ్బమ్మను (ధనాని అప్పయ్యభార్య) పనిలోనుంచి తీసివేసి, అప్పయ్యకు పని యిచ్చారు. సుబ్బమ్మకు పంచాయితీబోర్డులో షుమారు 8 సంవత్సరాల సర్వీసువుంది. సుబ్బమ్మ తనకు జరిగిన అన్యాయాన్ని పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారికి తెలుపుతున్నది. ప్రెసిడెంటు నాకు తెలియదు పొమ్మన్నారు.

ఈ విషయం డిప్యూటీ యిన్‌స్పెక్టరు ఆఫ్ లోకలుబోర్డ్సుకు జిల్లా పంచాయితీ ఆఫీసరుగారికి తెలియజేయబడింది.

సవరణలు

బ్రాహ్మణకోడూరు గ్రామంలో మాదన గుంట అప్పారావుగారి ధాన్యం బ్లాక్‌మార్కెటుకు పోతుండే పట్టుబడినట్లు పనుపులేటి సుబ్బయ్యగారి పేరుతో 3-3-47 వ తేదీన ప్రజాశక్తిలో ప్రచురింపబడిన వార్త రూఢి కాదని మావిలేఖరి విచారించగా తెలిసింది.

★

నిన్నటి 'ప్రజాశక్తి'లో ఉయ్యూరు నుగరు కార్మికుల కోర్కెలకు సంబంధించిన వార్త తప్పుపడింది. శీర్షికలో "నెలజీతం రు 35-0-0 ఉండాలి" అని సవరించుకోవాలి.

లేఖలు

★

స్కూలుఫైనల్ పరీక్షలు రోజు కొకటి వుండాలి

చల్లపల్లి, ఏప్రిల్ 2

ఈ సంవత్సరము స.రీ.జె. పత్రములు బయట పడుటవలన వాడా వేయబడిన పరీక్షలు యీ నెల 21 వ తేదీన ప్రారంభమగును. అనగా నిది వేసవిలో పరీక్షలు జరుగుచున్నవి ఇట్టి వేసవిలో రోజుకు రెండు పరీక్షలు వ్రాయుట కష్టతరమైన పని. ముఖ్యంగా మధ్యాహ్నం పరీక్ష వ్రాయుట కష్టము. వేసవిలో రోజుకు 6 గం. లు పరీక్ష వ్రాయుట వలనవిద్యార్థులు మానసికంగాను, శారీరకంగాను కూడా చాలా అలసట చెందుదురు. ఇందువలన విద్యార్థులు పరీక్షలు కూడా సరిగా వ్రాయలేరు.

అదియుమగాక ఇంటర్మీడియేట్ పరీక్షలు రోజునకు ఒకటే జరుగుచున్నవి. అట్టియెడ అంతకంటె చిన్నవయస్సు గల స్కూలు ఫైనల్ విద్యార్థులకు రోజుకు రెండు పరీక్షలు వ్రాయమనుట విద్యార్థులను కష్టపెట్టుటకు గురిచేయుట అవుతుంది. ఈవద్దతిని ఆర్. వెంకటనారన్ వంటి ప్రముఖ విద్యావేత్తలు ఆక్షేపించి ఖండించారు. స్కూలుఫైనల్ విద్యార్థులకు రోజుకు ఒక పరీక్షనే పెట్టాలని అవసరమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కనుక విద్యార్థులు, విద్యావేత్తల కోర్కెను మన్నించుట ప్రభుత్వ కర్తవ్యము. ఇందుకై ఆందోళన చేయవలెనని సరిగా విద్యార్థులను విద్యాభిమానులను కోరుచున్నాము.

స్కూలుఫైనల్ పరీక్షలను కాపీలు జరిగినవనే నెపంతో అవనిగడ్డ సెంటరును ఎత్తివేసి, అక్కడనున్న 70 మంది విద్యార్థులను 10 మైళ్ళ దూరంలో వున్న చల్లపల్లి పంప ప్రయత్నిస్తున్నట్లు తెలియుచున్నది. ఇందువలన అవనిగడ్డ విద్యార్థులు అనేక ఇబ్బందులపాలు కావలసి వస్తున్నది. కనుక అవనిగడ్డ సెంటరును మార్పుచేయవలదని ప్రభుత్వమువారిని కోరుచున్నాము.

చలసాని శ్రీనివాసరావు
కృష్ణాజిల్లా విద్యార్థి ఫెడరేషన్, సహాయ కార్యదర్శి

★

అమలాపురం విద్యార్థుల పరీక్షలు

అమలాపురం, 28

అమలాపురం బోర్డు హైస్కూలు విద్యార్థుల పరీక్షలు పూర్వంమంది ఏప్రియల్ 20 నుండి మొదలుపెట్టేవారు. కాని యీ సం॥ స్కూలుఫైనల్‌వారియొక్క పరీక్షాపత్రములు తెలియుటచే, ఏప్రిల్ 6 వ తారీఖున నుండి పరీక్షలు పెడుదుమని హెడ్మాస్టరు నోటీసు పంపినారు. అట్లైనను ఏప్రియల్ 6 మొదలు 20 వరకు కొన్ని, స్కూలు ఫైనలుపరీక్షలు అయినతరువాతకొన్ని, ఉండునని ఆ నోటీసులో వుంది. స్కూలుఫైనల విద్యార్థుల పరీక్షలుబటి ఇదివరకు కొన్ని రోజులు సెలవులు వచ్చినవి. ఆ సెలవులలో చదివినవారు కొందరు, చదవనివారు కొందరు కలరు. అందుచేత బోర్డువారు, స్థానిక అధికారులు వెంటనే గలుగజేసుకొని ఈ స్కూలు విద్యార్థుల పరీక్షలు, స్కూలు ఫైనలు పరీక్షలు అయినతరువాత పెట్టించవలసినదిగా కోరుచున్నాను.

వక్కలంక భీమేశ్వరశర్మ
పట్టణ విద్యార్థిఫెడరేషను అధ్యక్షుడు

చల్లపల్లి ఎస్టేటులో స్త్రీలపై అత్యాచారాలు

విమ్మగడ్డ, మార్చి 31

దివితాలూకా మహిళాసంఘ కార్యదర్శిని శ్రీ మాలెంపాటి శారదాంబగారు యీ విధముగా ప్రకటిస్తున్నారు.

దివితాలూకాలోని పెద్దప్రోలు గ్రామము లోని చెరువులు అనాదిమండి గ్రామస్థులచే వాడుకొనబడుచూ, మరమ్మతు చేయబడు చున్నవి. ఇప్పుడా చెరువులను చల్లపల్లి జమీందారు దురాక్రమణ చేయుటకు, పోలీసుల సహాయముతో గ్రామస్థులపై దౌర్జన్యములకు పూనుకొన్నారు.

27-3-47 వ తేదీన జమీందారు అనుచరులు పోలీసు బందోబస్తుతో పెద్దప్రోలు వల్లి గ్రామంలోని స్త్రీలపైకూడా విచ్చలవిడిగా లాఠీఛార్జీ చేశారు.

అందులో శ్రీమతులు మండవ లలితాంబ, అల్లంశెట్టి రుక్మిణమ్మ, యర్ల చింతలమ్మ అనువారిని కొట్టి అరెస్టుచేసి చల్లపల్లి తీసికొని వెళ్ళారు. తరువాత గ్రామముపై పోలీసులు, జమీందారీ అనుచరుడు మండవ సీతారామయ్య యిల్లిల్లు తిరిగి అరెస్టులకు పూనుకొన్నారు. స్త్రీలను దుర్భాషలాడు చున్నారు. 28 తేదీన శ్రీమతులు మురాల సీతామహాలక్ష్మి, వెంకట రత్నమ్మ అను స్త్రీలనుగూడ అరెస్టుచేసి జమీందారీ అనుచరుల యింటికి తీసికొనివెళ్ళి లాఠీలతో కొట్టినట్లు తెలుస్తోంది. అచటనే వారిని అన్నము తినమనగా, వారు నిరాకరించి, గ్రామ లైబ్రరీవద్దగాని, చెరువువద్దగాని భోజనము చేస్తాముగాని యీ జమీందారీతొత్తు యింట తినమని నిరాకరించారు. చివరకు భోజనము పెట్టకుండనే చల్లపల్లి తీసికొని వెళ్ళారు. జైలులో స్త్రీలకు ప్రత్యేకవసతులులేవు. 4 గురు పట్టే జైలులో 18 మందిని యిరికించారట.

తిరిగి పోలీసులు, జమీందారీఅనుచరులు గ్రామములో పురుషులు యిండ్లవద్ద లేనిసమయంలో స్త్రీలపై దౌర్జన్యములు చేయుటకు ప్రయత్నించుచున్నారు.

ఈ చల్లపల్లి జమీందారు అనుచరులు, పోలీసులుచేయు యీ దుర్మార్గాలను అరికట్టి అరెస్టుచేసిన సోదరీమణులను వెంటనే విడుదల చేయాలని, ఆందోళన చేయవలసినదిగ విజ్ఞప్తి చేస్తున్నాను.

పోలీసు సోదాలు

దివి తాలూకా చిరువోలు లంకలో వనకా మల్లికోటయ్యగారి యిల్లు సోదాచేశారు. నిషిద్ధములైనవి యేమియు దొరకలేదు.

విశ్వనాథపల్లి నుండి మేజిస్ట్రేటు కోర్టుకు వాయిదావుంది ఒకరువెళ్ళగా అవనిగడ్డ వద్ద అరెస్టు చేశారు

స్త్రీలను లాఠీలతో బాది నిర్బంధించుట తగదు

దివి తాలూకా మహిళాసంఘ తీర్మానాలు

చల్లపల్లి, మార్చి 31

దివి తాలూకా మహిళాసంఘ వర్కర్ల సమావేశము చల్లపల్లిలో శ్రీమతి వెల్లంకి అన్నపూర్ణమ్మగారి అధ్యక్షతను 28-3-47 వ తేదీన జరిగింది. సమావేశములో ఈ క్రింది తీర్మానములు చేయబడినవి.

మద్రాసు కాంగ్రెసు ప్రభుత్వం ప్రజా వుద్యమాలను దెబ్బగొట్టుటకు చేసిన ప్రజా శాంతి రక్షణ చట్టమును రద్దు చేయాలని, అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలనీ, చల్లపల్లి జమీందారు, పోలీసులు యేకమై గాజుల్లంక, జువ్వలపాలెం, పెదప్రోలు గ్రామాలలో అత్యాచారాలు చేయడం, లాఠీఛార్జి చేసి అరెస్టు చేయడం ఆపాలని, ఇట్టి అక్రమాలకు పూనుకొన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఏప్రిల్ 15 వ తేదీన తాలూకా ప్రతినిధుల సమావేశం జరపాలనీ, ఈలోగా గ్రామసంఘాల యెన్నికలు జరిపి తాలూకా సంఘానికి పంపాలని తీర్మానించారని మాలెంపాటి శారదాంబగారు వ్రాస్తున్నారు.

ఉత్పత్తిపెంచి బట్టకరువు తీర్చాలి మగ్గానికి మజూరీ రు.75 నిర్ణయించాలి

తూర్పుగోదావరి చేనేతసంఘ తీర్మానాలు

రాజమంద్రి, మార్చి 27

రాజోలుతాలూకా జగ్గన్నపేటలో తూర్పు గోదావరిజిల్లా చేనేతసంఘ వర్కింగుకమిటీ సమావేశం మార్చి 24 న జరిగింది. ఈ దిగువ తీర్మానములు ఏకగ్రీవంగా అంగీకరించబడ్డాయి.

మజూరీల నిర్ణయం

మిల్లు యజమానులు చేసే దొంగ మార్కెట్టును పూర్తిగా నివారణ చేసి, అన్ని మిల్లులు 3 షిప్టులు నడిపితే ఇప్పుడు 60 వేల బేళ్ళు తయారుచేసి, 45 వేలకు లెక్కలు చూపి దొంగ మార్కెట్టు చేస్తున్నారు. ప్రభుత్వం విచారిస్తే రుజువుచేయుటకు కార్మిక సంఘాలు సిద్ధంగా వున్నాయని నివాలు చేస్తున్నాయి. నెలకు పౌ 20 లు నూలు సులభంగా అందుతుంది. ఇప్పుడు బజారులో అమ్మే 40 నెంబరు చీర రు. 12-8-0 అయితే అప్పుడు రు. 8-2-0 కు అమ్మవచ్చు. ప్రజలకు బట్ట చవుకగావస్తుంది. (మూడవ వంతు ధర తగ్గుతుంది. అమ్మే వర్తకునికి రు. 1-3-0 లాభం వస్తుంది. నేసే వానికి నెలకు రూ 75 లు మజూరీ గిడుతుంది. మిల్లుబట్ట - చేనేతబట్ట కలిసి, రేషనింగు పెట్టితే బట్ట కరువుకూడా కొంతమట్టుకు తగ్గుతుంది. గాన చేనేత కార్మికునికి నెలకు కనీసం మగ్గానికి రు. 75 లు మజూరీ నిర్ణయించవలెను. ఇట్టి రాష్ట్ర మజూరీల నిర్ణయ కమిటీలోనికి, ఆంధ్రరాష్ట్ర చేనేత సంఘ ప్రతినిధులను జిల్లాలవారీ తీసుకోవలెను.

మగ్గాలకు నూలుపంచే విధానం

జిల్లాలోవున్న 26 వేల మగ్గాల్లోనూ, 6 వేలకుపైగా దొంగమగ్గాలున్నాయి. ఇంకో ప్రక్క న్యాయమైన మగ్గాలకు నూలులేదు. ఇప్పుడు ప్రభుత్వ నూలుపంపక విధానంవల్ల కూడా, భోగస్ మగ్గాలకు నూలు అంది, న్యాయమైన మగ్గాలకు నూలురాదు. గాన యీ అరాచకాన్ని తొలగించుటకు యీదిగువ పద్ధతిని ప్రభుత్వం అమలు జరపాలి.

(1) 16 ఏండ్లునాటి నేయగలిగిన ప్రతి వ్యక్తికీ ఒకమగ్గం వ్రాయాలి. ఈఇద్దరిలో కనీసం ఒకరు నేయగలిగినా ఒక మగ్గానికి నూలుపొందే హక్కుండాలి.

(2) మాస్టరువీవర్లు, డీలర్లు, జీవితమంతా ఇతర వృత్తులు చేసేవారి మగ్గాలన్నీ రద్దు చేయాలి.

(3) పై పద్ధతి ప్రకారం జిల్లా అంతటా మగ్గాల లిస్టువ్రాసి వీటికే నూలు సప్లయి చేయవలెను.

ఆహార కమిటీలు

ఆహారకమిటీల్లో పెత్తందార్లుండడంవల్ల, వీవర్సు సమస్యలు తీరక నానాబాధలు పడుతున్నారు. అందుచేత జిల్లా అంతటా మా సంఘ ప్రతినిధులను తీసుకొనవలెను. జిల్లా ఆహార కమిటీలోకి, మా సంఘ ప్రతినిధులపేర్లు యిమ్మన్నారేగాని, తీసుకోలేదు. గాన వెంటనే తీసుకొని జిల్లాఆహారకమిటీనిపనిచేయించాలి.

కోపరేటివ్ సొసైటీలు

సొసైటీలనుగురించి ప్రభుత్వం ఆశకొల్పే ప్రకటనలు యెన్నిచేసినా, ఆచరణలో, వీవర్సుకు నిష్ప్రయోజనం కలుగుతున్నది.

చందుర్తి, కొత్తపల్లి వగైరా గ్రామాలలో దబ్బుకట్టి చాలాకాలమైననూ అవి రిజిష్టరు కాలేదు. చేనేత కాంగ్రెసు అబద్దపు మాటలు వింటూకాలయాపన చేస్తున్నారు. పెద్దపురం, హసనాబాద,ఆదివారపేట వగైరా సొసైటీలలో, కమ్యూనిస్టులనే కారణంచేత చేర్చుకోవడం లేదు. ఇట్టి చర్యలను వెంటనే అరికట్టి, అన్ని కొత్త సొసైటీలను రిజిష్టరు చేసి, అందరినీ చేర్చుకోవలెను. 500 మైళ్ల పెద్దాపురంలాంటి ముఖ్య కేంద్రాలలో రెండవ సొసైటీ పెట్టుకొనుటకు అనుమతించవలయును.

కార్మిక వ్యతిరేక చట్టాలు

రాష్ట్ర, కేంద్రాలలో, కాంగ్రెసు - లీగు మంత్రివర్గాలువచ్చి, ఎన్నికల్లోచేసిన వాగ్దానాలు మరచిపోయి, కార్మికులు తమకనీస కోర్కెలకోసం, సమ్మెలుచేస్తుంటే రక్త ప్రవాహాలలో ముంచుతున్నారు. సమ్మెలనణచేచట్టాలు చేస్తున్నారు. ఇట్టి కాంగ్రెసు - లీగు ప్రభుత్వాల కార్మిక వ్యతిరేకసంధానాను తీవ్రంగా ఖండిస్తూ, అ॥ భా॥ ట్రేడుయూనియను కాంగ్రెసు కార్మికుల తరపున ఇచ్చిన కనీసకోర్కెల ప్రణాళికను అమలు పరచమని కోరడమైనది.

పందలపాక మిల్లుకార్మికుల కనీస కోర్కెలు

పందలపాక మిల్లుయజమానులు, ఎర్రుడి కేటరు అవార్డుగాని, కోర్టు ఆఫ్ ఎంక్వైరీ తాత్కాలిక సహాయాన్నిగాని అమలుపర్చకుండా, కార్మికులను మోరహింసలకు గురి చేస్తున్నారు. వెంటనే ప్రభుత్వం కలుగచేసుకొని, మిల్లుకార్మికుల కోర్కెలు నంగీకరింపచేసి. 3 షిప్టులద్వారా, త్రైపాక్షికకమిటీల ద్వారా మిల్లునుత్రిప్పి, మాలు అదికోత్పత్తి చేయవలెను. ప్రజారక్షణ చట్టాన్ని రద్దు చేయాలి.

ప్రజారక్షణచట్టం

కార్మిక, రైతు ప్రజావుద్యమాలను అణచే ప్రజారక్షణచట్టాన్ని రద్దుచేయవలెను.

కంభంతాలూకాలో చేనేతకాంగ్రెసు దోపిడీ

కంభం, మార్చి 27

కంభంతాలూకాలో షుమారు 4000 మగ్గములున్నవి. 6 మాసములకు పైగా ఒక్కొక్క మగ్గమునకు 5, 6 రూపాయలు చేనేతకాంగ్రెసు నాయకులు వసూలుచేసి వున్నారు. ఈవిధంగా వసూలుచేయుటవల్ల యింట్లో పురుషులు లేకున్నను మాలు బ్లాక్ మార్కెట్టుకు అమ్ముకుంటే లాభమెక్కువ వస్తుందనే కారణంతో స్త్రీలుకూడా కొనుటకు సిద్ధపడినారు. మగ్గాలసంఖ్య ఎక్కువైతే డబ్బు ఎక్కువ వస్తుందని చేనేతకాంగ్రెసు నాయకులు కార్డులిచ్చుటకు సిద్ధపడినారు. దీని ఫలితంగా బ్లాక్‌మార్కెట్టులో అమ్మేవారి సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.

నిజమైన నేతపనివారు యిచ్చేనూలు నేసే మగ్గాలకు 15 రోజులకుగూడ సరిపోకుండా వుండెను దీనిలో లాభాలకు ప్రాకులాడేవారి సంఖ్య ఎక్కువగుటచేత మగ్గాలు నేసేవారికి యిచ్చేనూలు వారం లేదా, 10 రోజులకు గూడా సరిపోక ఆందోళన పడుచున్నారు. ఈ విషయం జిల్లా టెక్స్‌టైలు ఆఫీసరుతో పోయి చెప్పినా ఫలితం శూన్యం.

ఈ తాలూకాలో కంభం, గిద్దలూరు, బెస్తవారిపేట యీ 3 చోట్ల మాత్రమే. నూలు యిచ్చుడిపోలు నియమించి వున్నారు. చేనేత పారిశ్రామికులు, నూలు తెచ్చుకొనుటకు 18 లేక 19 మైళ్ళు రావలసియున్నది. కష్టపడి నడిచివచ్చినను పంచుటకు 2 లేక 3 రోజుల వ్యవధి జరుగుచున్నది. పైగా చేనేత కాంగ్రెసు నాయకుల చేతుల్లో కార్డులు పెట్టుకొని 1-0-0 యిస్తేనే కాని నూలు యివ్వరు.

యీ నెల 14 న బెస్తవారిపేటలో జరిగిన మీటింగు ఖర్చులకని చేనేత కాంగ్రెసువారు 1-0-0 వసూలు చేసినారు. చీటికి మాటికి యీ ఖర్చులని ఆ ఖర్చులని డబ్బు వసూలు చేయుటం పరిపాటి. యిచ్చిన డబ్బుకు రశీదు యివ్వమంటే, చేనేత కాంగ్రెసులో చేరినట్లు రసీదు యిస్తున్నారు.

ఆసియా సోవియట్ ప్రతినిధులు

అల్లాహాబాద్ విశ్వవిద్యాలయంలో ఉపన్యసిస్తారు

ఢిల్లీ, ఏప్రియల్ 3

అఖిలాసియా మహాసభలో పాల్గొన్న ఆసియా సోవియట్ ప్రతినిధులు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ వరల్డ్ ఎఫైర్సుకు అతిథులుగా కొన్నాళ్ళుంటారు.

అల్లాహాబాద్ విశ్వవిద్యాలయంలో వారి ఉపన్యాస కార్యక్రమము ఏర్పాటు చేశారు సంయుక్త రాష్ట్ర హోమ్‌శాఖ మంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయి సోవియట్ ప్రతినిధులను ఆహ్వానిస్తారని తెలుస్తూ ఉంది.

రైతుల ఆహార అవసరాన్ని ధాన్య సేకరణోద్యోగి నిర్ణయిస్తాడు

మద్రాస్ ప్రభుత్వపు కొత్త ఆజ్ఞలు

మద్రాస్, ఏప్రిలు 2

మద్రాస్ ప్రభుత్వం నేటి గెజెట్‌లో ఆహార ధాన్యాల సేకరణకు సంబంధించిన ఆజ్ఞలు ప్రకటించారు దీని ప్రకారం ధాన్యం కొనుగోలు ఆఫీసరు రైతుల యింటి ఖర్చుల కెంత అవసరమో, విత్తనాలు, కూలీలు మొదలగు ఖర్చుల కెంత అవసరమో నిర్ణయించి, రైతు ప్రభుత్వానికి అమ్మవలసిన మిగులుధాన్యమును నిర్ణయిస్తాడు.

ఆ ధాన్యాన్ని ప్రభుత్వం కొనేవరకూ కాపాడవలసిన బాధ్యత రైతుదే అన్నారు. ఏ భూస్వామికైనాగాని. భూస్వాముల వర్గానికిగాని ఈ నిబంధనలు చెల్లకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆజ్ఞాపించవచ్చునట.

భూమిశిస్తు పద్ధతుల సవరణ సూచించుటకు

విజ్ఞుల అభిప్రాయం కోరుతూ రివెన్యూమంత్రి ప్రకటన

మద్రాస్, ఏప్రిల్ 3

భూమిశిస్తు పద్ధతులలో సవరణలు చేయడానికి ప్రభుత్వం తలపెట్టినట్లూ, ఆ విషయంలో విషయజ్ఞుల అభిప్రాయాలు అవసరమని కోరుతూ మద్రాస్ రివెన్యూశాఖామంత్రి నేడొక ప్రకటన చేశారు :

"జమీందారీవిధానపు రద్దునుగురించి బిల్లు తీసుకొనిరావడానికి బ్రిటిష్ రాజా అనుమతి అవసరం కావడంచేతనే ప్రకాశంగారు జమీందారీ శిస్తుదు 1802 నాటిస్థితికి తెచ్చేటందుకు ఒక బిల్లును, జమీందారీల రద్దుకొరకొక తీర్మానమూ అసెంబ్లీలో పెట్టారు. 1947 ఫిబ్రవరి 20 న ప్రైమ్‌మినిష్టరు అట్లీఒక ప్రకటన చేస్తూ, సంస్థానాలపై సార్వభౌమాధికారాలు పసులుకుంటున్నామన్నాడు. అందుచేత పెర్మనెంటు సెటిల్మెంటును రద్దుచేయడానికికూడా అభ్యంతరం చెప్పలేపోవచ్చు. ప్రస్తుతం పెట్టాలనుకున్న ఎస్టేట్సు ల్యాండ్ బిల్లు కార్యరూపంలోకి వచ్చేటంతకి 6, 7 ఏళ్ళు పడుతుందంటున్నారు. కోర్టు ఆవార్డ్సు రూపంలోనో ఏదన్నా మరొకరూపంలోనో జమీందారీలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని, పన్నులు తగ్గించి, జలాధారాలు బాగుపరచి, సర్వే మొదలయినవి చేయించాలని కొందరి సలహా. ఏవిధంగా చేయడమో నిర్ణయించ డానికై కమిటీ వేయడంలో ఇప్పుడు అర్థంలేదు. అందుచేత జమీందారీ బిల్లు ఎట్లుండాలి? రైత్వారీ భూములపన్ను పరిమితిఎలావుండాలి? భూస్వామికీ-రైతుకూ ఎట్టి సంబంధాలుండాలి? అనే వాటిపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చేముందు ప్రజాసంస్థలను, విషయజ్ఞులను సంప్రదించదలచు కొన్నాము. ఇదంతా ఏప్రియలు 16 లోపునపూర్తవాలి. ప్రభుత్వం కొద్దిమందికి ఆహ్వానం పంపుతుంది. పైగా ఇతరులు వ్రాతమూలకంగానూ, వాగ్రూపంగానూ ఈ విషయమై సలహాలిస్తే ప్రభుత్వం తీసుకొంటుంది. ఈనెల 20న సమావేశమయ్యే కాంగ్రెస్ అసెంబ్లీపార్టీ ఈవిషయాన్ని చర్చిస్తుంది. రాబోయే సమావేశంలో అసెంబ్లీలో కూడా దీనిని చర్చకుతెస్తాం

అత్యవసరమయిన సమస్యాన్ని మించి ఎక్కువకాలం దీనికి వ్యయపరచమని ప్రభుత్వం ప్రజలకు వాగ్దానం చేస్తూంది.

సేలంజిల్లాలో రైతులపై కాల్పులు

సేలం, ఏప్రిల్ 3

మార్చి 31 వ తేదీన సేలంజిల్లా నమక్కల్ తాలూకా వెయ్యాంపాలయం గ్రామంలో ధాన్యసేకరణ సందర్భంలో పోలీసులు లాఠీఛార్జి జరిపి, తుపాకులు కాల్చారు.

(మిగతా 4వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ నిధికి విరాళాలు

నెల్లూరు

నెల్లూరుజిల్లాలో ముఖ్యముగు కామ్రేడ్స్ అండమాన్ డిటెన్షనులో వున్నారు. అయినప్పటికి పార్టీనిధికి తోడ్పడంలో వెనుక పడగూడదనే వుత్సాహంతో కామ్రేడ్స్ పార్టీనిధి వసూళ్ళకు పూనుకున్నారు. నేటివరకు జిల్లా ఆఫీసుకు చేరిన మొత్తం.

గూడూరు	167 12 0
వెన్నూరు	12 8 0
వెంకటగిరి	16 0 0
నెల్లూరుతాలూకా	49 14 0
మొత్తం	136 2 0

నూజివీడు

నూజివీడు తాలూకా పార్టీనిధి వసూళ్ళ సందర్భంలో కాంగ్రెస్ రైతాంగం కూడా పార్టీనిధికి తోడ్పడ్డారు.

దారుణ నిర్బంధవిధానాన్ని ఎదుర్కొంటూ, జమీందారీ విధాన నిర్మూలనానికి నిరంతరం కృషి చేస్తూన్న కమ్యూనిస్టుపార్టీ నిధికి తోడ్పడడంలో రైతులు, కార్మికులు అద్భుతమైన ఉత్సాహం చూపెడుతున్నారు. నేటి వరకు వసూలు అయిన మొత్తం.

నూజివీడు స్కావెంజర్సు	25 0 0
రంగన్నగూడెం	332 0 0
పల్లెర్లమూడి	219 0 0
ఏలేరు	60 0 0
కొత్తపల్లి	25 0 0
మొత్తం	661 0 0

దావులూరు

గుంటూరుజిల్లా దావులూరు కామ్రేడ్సు ప్రస్తుతం వందరూపాయలువసూలుచేస్తూ మే నెలఆఖరులోగా 1500-0-0 వసూలుచేయగలమని వ్రాస్తున్నారు.

చింతలపూడి

కోటపాడు సెంటరులో పార్టీ సానుభూతిపరులైన సామాన్య రైతులు, కూలీలు యీ సంవత్సరం పంటలు వాడి అతివికృష్ట జీవితం గడుపుతున్నారు. కమ్యూనిస్టుపార్టీ 3 లక్షల నిధికి యిచ్చిన పిలుపును గుర్తించి వారిశక్తికొలది పార్టీకి తోడ్పడుతున్నారు. నేటివరకు వసూలుచేసిన మొత్తం రు 77.

పెండ్లి వివాహాల సందర్భంలో వచ్చిన మొత్తం

వివాహముల సందర్భములో కమ్యూనిస్టుపార్టీకి వచ్చిన విరాళాలు :

పరిమా కోటిలింగంగారు తన కుమార్తె వివాహ సందర్భంలో 5-0-0.

మహమ్మద్ ఖాన్‌సాహెబ్‌గారు తమ కుమార్తె మహమ్మది యుబ్రహీం వివాహ సందర్భంలో 10-0-0.

పుల్ముటి కోటమల్లయ్యగారు తమ కుమారుల వివాహాలకు 10-0-0.

నల్లా చంద్రశేఖరరావుగారు తన వివాహ సందర్భంలో 25-0-0.

పార్టీనిధి

రాష్ట్ర కమ్యూనిస్టుకమిటీ ప్రకటన

ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ క్రింది ప్రకటన చేస్తోంది :

పార్టీనిధి వార్తలు, వ్యక్తులు గ్రామ శాఖ, తాలూకా కమిటీల ద్వారానే పంపాలి. వసూలైన మొత్తం వార్తావాటు విధిగా వుండాలి.

ట్రూమన్ నిర్ణయానికి విదేశవ్యవహారసంఘ ఆమోదం

మిత్రరాజ్యసమితికి నామమాత్రం అధికారం

వాషింగ్టన్, ఏప్రియల్ 3

అమెరికా శాసనసభ విదేశ వ్యవహార ఉపసంఘం గ్రీసు, టర్కీల విషయంలో ట్రూమన్ తీసుకొన్న నిర్ణయాన్ని అమోదిస్తూ ఈవేళ తీర్మానించింది. మిత్రరాజ్య సమితికి నామమాత్రమైన అధికారాన్నిస్తూ ఒక సవరణ సూచించారు. అందులో ఇలా వుంది.

"అమెరికా సహాయాన్ని విరమించుకోవాలని భద్రతాసంఘం నిర్ణయించి, ఆ నిర్ణయాన్ని అమెరికా వీటో చేయకుండా ఉంచే అమెరికా గ్రీసు, టర్కీ ప్రభుత్వాలకు తోడ్పడటం మానుకోవాలి. లేక, మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ గ్రీసు టర్కీల ప్రభుత్వం విషయంలో తగు చర్యతీసుకొని ఇక అమెరికా తోడ్పాటు అనవసరమనే పరిస్థితుల్లో ఈ తోడ్పాటును విరమించుకోవాలి."

ట్రూమన్ నిర్ణయం మిత్రరాజ్యసమితిని త్రోసిరాజు చేస్తున్నదనే విమర్శనమంది తప్పించుకోడానికే ఈ సవరణ పెట్టారు. మిత్రరాజ్యసమితి మాట చెల్లదమా లేదా అనేది అమెరికా ఇష్టా యిష్టాలపైనే ఆధారపడి వుండాలి అని ఈ సవరణ స్పష్టం చేస్తోంది.

చైనాలో అమెరికాసేన

కొమింటాంగు కోరికపై ఇక ముందుకూడా కొంత ఉంచుతామని మార్షల్ జాబు

మాస్కో, ఏప్రియల్ 2

"చైనాను గురించి చర్చించడానికి వీల్లేదు. జాబమూలకంగా తోగట్టా తెలుపుకుందాం" అని అమెరికా విదేశాంగమంత్రి జార్జిమార్షల్ ఇటీవల మాలొటావ్‌కు తెలిపారు. మాలొటావ్ అంగీకరించారు.

ఆ ప్రకారం మార్చి 31 న జార్జిమార్షల్ మాలొటావ్‌కు జాబురాశారు. చైనానుంచి సేనలతొలగింపు జూన్ మొదటితేదీకి పూర్తి అవుతుందన్నారు. కాని, ఆ తరువాతకూడా మొత్తం 6,180 మంది అమెరికా సైనికులు, నావికులు చైనాలో ఉంటారట. కొమింటాంగు ప్రభుత్వపు కోరికమీదనే వారిని ఉంచుతున్నామని మార్షల్ సంజాయిషీ కూడా రాశారు.

చైనాలో పర్యవసానం త్వరిత్వాన్ని మామకుంటున్నామని, అమెరికా సేనలను పూర్తిగా తొలగిస్తున్నామనీ అమెరికా ప్రభుత్వం లోగడ ప్రకటించింది. ఈ ప్రకటన ఎంత బూటకమో పై వివరాలు కొంత బయటపెడుతున్నాయి. కాని, అమెరికా సేనలను చాలా పెద్దదియైన కేంద్రాల్లోనుంచి మాత్రమే తొలగిస్తున్నారనీ, వాటిలో కూడా చాలా భాగాన్ని దేశంలోపలవున్న ఇతర కేంద్రాలకు రహస్యంగా పంపుతున్నారనీ లోగడ పత్రికలు ప్రకటించాయి. దీనిబట్టి చూస్తే చైనాలో ఇకముందుకూడా ఉండే అమెరికా సైనికుల సంఖ్య మార్షల్ బయటపెట్టినంత తక్కువగా ఉండదన్నది స్పష్టం.

మిత్రరాజ్య పునర్నిర్మాణ సంఘ నావపై కొమింటాంగు విమానదాడి

షాంఘై, ఏప్రియల్ 2

మిత్రరాజ్య పునర్నిర్మాణ సంఘానికి చెందిన 'వాంచెంగ్' అనే నావపై కొమింటాంగు విమానాలు ఈవేళ దాడిచేశాయి. నావాధిపతి విలియం లీకి తీవ్రమైన గాయాలు తగిలాయి.

ఈనావ ఏడ్మరల్ అనే కమ్యూనిస్టు అధీన కోశాగ్రము... లో ఉండగా ఈదాడి జరిగింది.

మిత్రరాజ్య పునర్నిర్మాణ సంఘం అందజేసే అహార, వైద్య సహాయాలు కమ్యూనిస్టు అధీన ప్రాంతాల్లోని ప్రజలకు అందకుండా చేయడానికి కొమింటాంగు ప్రభుత్వం పంతపూనుకొనికి పూనుకుందో దీనివల్ల స్పష్టమవుతుంది.

ఆజాద్‌ఫౌజు ఖైదీల విడుదలకు సర్వసేనాని అభ్యంతరం

దిక్కరించలేక ఫెడరల్ జడ్జీలనిర్ణయానికి తాత్కాలిక ప్రభుత్వం వదిలింది

న్యూఢిల్లీ, ఏప్రియల్ 3

నేడు కేంద్ర శాసనసభలో అబ్దుల్ గనీ ఖాన్ ప్రతిపాదించిన ఆజాద్‌ఫౌజ్ విడుదల తీర్మానం చర్చకు వచ్చింది.

తర్వాత పండిట్ నెహ్రూ మాట్లాడారు:

విచారణల కాలంలోనూ, ఆ తర్వాత కూడా ఆజాద్‌ఫౌజ్ విషయమై మనం చేయగలదంతా చేశాము. వారి సమస్యలో గర్భీకృతమై వున్న మిలిటరీ శిక్షణకు వ్యతిరేకిందారనే విషయానికి మనం ప్రాధాన్యత యివ్వలేదు. వారుచూపిన దేశభక్తినిమాత్రమే మనం గమనించాం.

"ఆజాద్‌ఫౌజులోనివారికి జీవితసౌకర్యాలు కలిగించడానికి ప్రయత్నించాం. మిలిటరీలోనికి, పోలీసులోనికి మాత్రం నిషేధం వున్నా మిగిలిన వుద్యోగాలలో వారికి నిషేధం లేదు. మిగిలిన పౌరులతోపాటేవారూ.

"ఈవిషయంలో సర్వసేనాని చాలా దూరదృష్టినీ, తెలివినీ ప్రదర్శించారు. మిలిటరీ సమస్యలమాట ఏలాగున్నా, రాజకీయ కారణాలుచూపి ఆజాద్‌ఫౌజును శిక్షించరాదన్నాం. ప్రభుత్వము, సర్వసేనాని అంగీకరించారు. కాని, వాళ్ళనీ, మనని దృక్పథాలు వేరు. ఆ భిన్న దృక్పథంతో ఆజాద్‌ఫౌజ సైనికులను సైన్యాలనుండి డిస్మిస్‌చేశారు. అంవెన్నులు రద్దుచేశారు. అంతే. జైలుశిక్షలు వేయలేదు.

"కాని, దురంతకార్యాలు చేసినందుకై విచారణ చేయబడ్డవారు కొందరి విషయం వచ్చింది. ప్రస్తుతపుబిల్లులో ఉద్దేశించబడిన 7 గురి విషయం ఆ తరహాకు చెందినదే. దౌర్జన్యాలు చేసినందుకు సైనికులు, ఆఫీసర్లు కూడ సైన్యాలలో శిక్షించబడుతూండగా దౌర్జన్యకారులు ఆజాద్‌ఫౌజ్‌వారు అయినంత మాత్రాన శిక్షతప్పాలా అని వాదనవచ్చింది. ప్రజలుచూపే అసమ్మతినిబట్టి విచారణ, శిక్ష రెంటు త్వరగా వదులుకోవాలని మా అభిప్రాయం.

"కాని, సర్వసేనాని దృక్పథంవేరు. దీనివలన చాలా అనర్థాలువున్నాయని ఆయన అభిప్రాయం. దీనితో పెద్ద చిక్కువచ్చింది. సర్వసేనానికి సంబంధించిన వ్యవహారంలో ఆయన యిష్టం, సమ్మతిలేనిదే కలగచేసుకోవడమా, అనే సందిగ్ధంలో పడ్డాం. ఆలోచించాం. అందుకే ఈ ఆలస్యం అయింది."

"ప్రభుత్వం, సర్వసేనాని సదభిప్రాయాన్ని శంకించకుండా, దీనినొక ప్రత్యేక సమస్యగా ఎంచి పెడరల్ కోర్టు జడ్జీలను సలహా ఇవ్వమని కోరదలచింది. శిక్షలు మార్చడం, తగ్గించడం మొదలగు విషయాలమీద వారి అభిప్రాయం తెలుసుకోవదలచాం."

సిద్దిక్ అలీఖాన్: పండిట్‌జీ ఉపన్యాసం కరడుకట్టిన సామ్రాజ్యవాదోద్యోగి ఉపన్యాసంలా వుంది. దేశమంతా ఆజాద్‌ఫౌజువిడుదల కోరుతూంది. పెద్ద పార్టీలనాయకులతో ఏర్పడ్డ ఈ తాత్కాలిక ప్రభుత్వం ఆ పని చేయలేకపోతే గద్దెదిగడం మంచిది."

మహమ్మద్ నోమన్: కాంగ్రెసూ నెహ్రూ రాజకీయ ఎత్తులకోసం ఆజాద్ ఫౌజును బలపరిచారు. అంతకుతప్ప ఏమీ లేదు.

తీర్మానం ఉపసంహరించుకోబడింది.

వీట్-నామ్‌తోవెంటనే రాజీ చేసుకోవాలి

ఫ్రెంచికమ్యూనిస్ట్‌పార్టీఆందోళన

పారిస్, ఏప్రిల్ 4

ఇండోచైనా (వీట్-నామ్) సమస్యను గురించి ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ ఈవేళ పెద్ద బహిరంగసభ జరిపింది. 18 వేలకు పైగా సభలో పాల్గొన్నారు.

"వీట్-నామ్‌లో డాక్టరు హో-చి-మిన్ ప్రభుత్వంతో ఫ్రాన్సు వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలి," అని కమ్యూనిస్టు ప్రముఖులు మాట్లాడారు. పార్టీ సంయుక్త కార్యదర్శి, అసెంబ్లీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడూ అయిన జాక్సుడుక్లాస్ ఇలాఅన్నారు.

"ఇండియాలోనుంచి తొలగిపోతానని బ్రిటన్ మాటఇచ్చింది. ఇండియాలో బ్రిటిష్ సామ్రాజ్య పెత్తనం అంతరించబోతూంది. కాని, ఫ్రెంచి సామ్రాజ్యవాద వర్గాలు వీట్-నామ్‌లో సామ్రాజ్యాధిపత్యం చెలాయించాలనుకొంటున్నారు. అది అసంభవము. బలప్రయోగంద్వారా అక్కడ ఫ్రెంచి పలుకుబడిని నిలబెట్టుకోలేము. వీట్-నామ్ స్వాతంత్ర్యాన్నిగుర్తించడంద్వారానేఅక్కడ ఫ్రాన్సు హక్కులను దక్కించుకోగలం:

తన నిరంకుశాధికారాన్ని తిరిగి స్థాపించుకోడానికి డిగాల్ దుష్ప్రచారం ప్రారంభించారు. ఈ ప్రచారాన్ని ప్రతిఘటించాలని సభలో నిర్ణయించారు. డుక్లాస్ ఇలాఅన్నారు:

"నాజీదురాక్రమణను ప్రతిఘటించడానికి నిలబడిన మొదటి నాయకుడను తానేఅని డిగాల్ ప్రగల్భాలు కొడుతున్నారు. ఇది అబద్ధం. అతనికన్నా ముందే వదులిగించిన నాయకులున్నారు. ప్రతిఘటన పోరాటాన్ని అరికట్టే ఉత్తరాలను అతను లండనునుండి పంపేవాడు. ఆ వుత్తరువులను తృణీకరించడంద్వారానే ప్రతిఘటన ఉద్యమం ముందుకు పోగలిగింది. మిత్రరాజ్యాల యుద్ధకృషికి మహత్తర సహాయం చేయగలిగింది".

బ్రిటిష్ సైనిక బిల్లు

వ్యతిరేకుల కట్టుతుడవడానికి ప్రభుత్వ సవరణ

లండన్, ఏప్రియల్ 3

శాంతి సమయంలోకూడా నిర్బంధసైనిక సమీకరణ కావాలని లేబరు ప్రభుత్వం కామన్సులో ఒక బిల్లుపెట్టింది. దీనికి వ్యతిరేకంగా 70 మందికి పైగా లేబరుసభ్యులు వోటు చేశారు. వీరిలో ఎక్కువమంది బెవిన్ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద విదేశాంగ విధానంలో ఈ బిల్లు ఒక అంగమన్నారు. మరికొందరు. ప్రస్తుత ఆర్థిక క్లిష్టస్థితిలో ఇది అదనపు ఖర్చు అవుతుందన్నారు.

ఈవేళ లేబర్ ప్రభుత్వం తన బిల్లుకు తానే ఒక సవరణ పెట్టింది. నిర్బంధ సైనిక సమీకరణ కాలాన్ని 18 మాసాలనుండి ఏడాదికి తగ్గిస్తామని ఈ సవరణ. ఖర్చు ఎక్కువ అవుతుందన్న వారిని సంతృప్తిపరచి వ్యతిరేకుల్లోనుంచి చీలదీయాలన్నదే దీని ఉద్దేశ్యమని స్పష్టమవుతూంది.

పసిఫిక్కు దీవులపై ధర్మకర్తృత్వం

అమెరికాకు ఇస్తూ భద్రతా సంఘ నిర్ణయం

న్యూయార్కు, ఏప్రిల్ 3

లోగడ జపాను మాండేటరీ పాలనకింద ఉండిన పసిఫిక్కుదీవులను తన ఏకైక ధర్మకర్తృత్వంకింద ఉంచాలని అమెరికా ప్రభుత్వం కోరింది.

పసిఫిక్కు యుద్ధంలో ప్రధాన పాత్రను అమెరికాయే నిర్వహించింది. కాబట్టి ఇది సమంజసమే అని సోవియటు అంగీకరించింది. కాని, ధర్మకర్తృత్వ పరిపాలన భద్రతా సంఘ అధ్వర్యం క్రిందనే ఉండాలని సూచించింది.

ఈ విషయమై భద్రతాసంఘంలో నిన్న ఏకగ్రీవ నిర్ణయం కుదిరింది. ఆ దీవుల్లో, భద్రతాసంఘ అధ్వర్యంక్రింద, అమెరికా ధర్మకర్తృత్వ పరిపాలన సాగించాలని ఈ నిర్ణయం.

మడగాస్కర్ తిరుగుబాటు చల్లారిందట

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

పారిస్, ఏప్రియల్ 3

"మా సేనలు మడగాస్కర్ ప్రజల తిరుగుబాటును అణచివేశాయి" అని ఫ్రెంచి ప్రధానిరమాడియర్ గొప్పగాచెప్పుకున్నారు

మడగాస్కర్ పరిస్థితులను మిలిటరీ దృష్టితో విచారించాలి అంటూ ఫ్రెంచి వలస మంత్రి మౌటెట్ ఒక సైనికోద్యోగిని పంపారు. అక్కడ ఫ్రెంచి హక్కుల రక్షణ కేలాంటి చర్యలు తీసుకోవాలో అతను సూచించాలట.

అల్బేనియా బ్రిటన్ తగాదా

లోగడ అల్బేనియా సముద్రంలో మందుపాతరలు తగిలి రెండు బ్రిటిష్ నావలు మునిగిపోయాయి. ఈ విషయమై బ్రిటన్ భద్రతా సంఘానికి ఫిర్యాదుచేసింది. అమందు పాతరలు వున్నందుకు తప్పును అల్బేనియాకు అంటగడుతూ అమెరికా తెచ్చిన తీర్మానాన్ని సోవియటు మొన్న వీటోచేసింది.

ఇక తన ఫిర్యాదును అంతర్జాతీయ న్యాయస్థానం ఎదుట పెట్టడానికి అనుమతి యివ్వాలని బ్రిటన్ ఈవేళ భద్రతాసంఘం ఎదుట ఒక ప్రతిపాదన పెట్టింది.

వీటో సూత్రంలో భద్రతాసంఘం పరిస్థితులైపోతున్నదని వాపోయారు. అధిక సంఖ్యాకులు ఆమోదించిన తీర్మానాన్ని సోవియటు తన ఒక్క వోటుతో ఓడించడం తగునా అని దర్మపన్నారు పరిశీలకు. దర్మమంతా తన సామ్రాజ్యవాడు. దురాక్రమణ మంత్రిగా సదుంలోనే వున్నట్టు మాట్లాడారు. "పరమాణుశక్తి మొదలైనవిషయాల్లో కూడా వీటో సూత్రాన్ని అంగీకరిస్తే ఏమవుతుందో వూహించవద్దు" నపనుందరకాడను అన్నారు వేయబోయారు. ఈ సంస్థలో న్యాయం కలుగలేదు. కాబట్టి అంతర్జాతీయ కోర్టు ఎదుట అల్బేనియా సమస్యను పెడతామని ప్రతిపాదించారు.

ఈ విషయాన్ని గురించి ఆలోచించడానికి వ్యవధి కావాలని సోవియటు ప్రతినిధి కోరిన మీదట చర్చ బుధవారంనాటికి వాయిదా వేయబడింది.

డిటెన్యూల న్యాయమైన కోర్కెలు

మద్రాస్ ప్రభుత్వం వెంటనే అంగీకరించాలి

హక్కులసాధనకై డిటెన్యూలు నిరశనవ్రతం చేయకతప్పదా?

మద్రాస్, ఏప్రియల్ 2

పోలీసులు, అధికారులు పట్టువట్టి వేలూరులోని 150 మంది డిటెన్యూలు నిరశన వ్రతం చేయక తప్పని పరిస్థితులు తెచ్చి పెడుతున్నారు. ఒకొక్కరోజు గడిచినకొద్దీ డిటెన్యూల కొద్దిపాటి హక్కులు కూడా తొలగించి వేస్తున్నారు.

ప్రకాశం మంత్రివర్గంవుండగా

వేలూరు జైలులోని డిటెన్యూలు జనవరి 31 వ తేదీన - అంటే తమ్ము నిర్బంధించిన ఒక వారంరోజులకు - ప్రకాశం మంత్రి వర్గానికి తమ ఇబ్బందులను గూర్చి ఒక మెమొరాండం పంపారు. కాని. మంత్రులు పలుకలేదు. పంకలేదు.

తర్వాత భాష్యం మంత్రి వేలూరుజైలు చూడవచ్చినప్పుడు (ఫిబ్రవరి 21) డిటెన్యూలు తమ కోరికలను ఆయనముందు పెట్టారు.

1. 1940–45 ల నాడు అధ్వయుబర్ల ప్రభుత్వకాలంలో కాంగ్రెస్ డిటెన్యూలు అనుభవించిన సౌకర్యాలన్నీ ఇవ్వాలి.

2. రాజకీయ కార్యకలాపం సాగించకుండా అడ్డుపెట్టడానికే డిటెన్షను ఉద్దేశించబడింది గనుక డిటెన్యూలకు పత్రికలు జాబులు సెన్సారు చేయరాదు, పత్రికలు, పుస్తకాలు అన్నీ ఇవ్వాలి.

3, విచారణలోవున్న వారికి శిక్షించబడిన వారికి (సమ్మెలు, రైతు పోరాటాలు, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలలో) రాజకీయ ఖైదీలకిచ్చే సౌకర్యాల నివ్వాలి.

వాటికి భాష్యం మంత్రి చెప్పిన మొండి సమాధానాలు ఆంధ్రప్రజానీకానికి తెలుసును. తర్వాత ప్రకాశం మంత్రివర్గం వుండగా వాటిని గురించి ఆలోచించినట్లయినా లేదు. పైగా ఉన్నసౌకర్యాలు తీసివేశారు.

నూతన మంత్రివర్గంలో

కేసు విచారణలకు తీసుకు వెళ్ళినప్పుడు బి. తరగతి ఖైదీలను మాదిరిగా డిటెన్యూలను కూడా రెండవ తరగతిలో తీసుకు వెళ్ళేవారు. అదిమాని ఇప్పుడు కేసులకు మూడవ తరగతిలో ప్రయాణం చేయిస్తున్నారు.

కేసులకు వెళ్ళినవారు తమతో ఏమన్నా పుస్తకాలు తెచ్చుకుంటే జిల్లాపోలీసు సూపరింటెండెంటు అనుమతి కావాలన్నారు.

ఏప్రియలు 1వ తేదీ వరకూ డిటెన్యూలు నెలకు 2 జాబులు వ్రాయడానికి 4 జాబులు పుచ్చుకొనడానికి అధికారంవుంది. (కాంగ్రెస్ డిటెన్యూలు 18 జాబులు వ్రాసేవారు. 38 జాబులు అందుకొనేవారు) దానిని తగ్గించి నెలకొక జాబు మాత్రం వ్రాయ వచ్చునట 2 అందుకో వచ్చునట. అదైనా కేవలం సన్నిహిత బంధువులకే వ్రాయాలి. తన సన్నిహితుల పేర్లు ప్రభుత్వానికి ముందే తెలియపరచి అమోదం పొందాలట. వ్రాసే విషయాలు కేవలం కుటుంబ సమస్యల పైననే వుండాలట.

ప్రభుత్వంయొక్క ఈ చర్యకు నిరసనగా డిటెన్యూలు ఏప్రియల్ 1 నుండి ఏ జాబులు వ్రాయడానికీ,అందుకొనడానికీ నిరాకరించారు.

పోలీసులు, వుద్యోగులు డిటెన్యూలు తమ హక్కులకై పోరాడక తప్పనిసరి చేస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెసు మంత్రులు, సామ్రాజ్యవాదోద్యోగులకు సర్వాధికారాలు విడిచిపెట్టి చూస్తుంటే, దేశభక్తులా కాంగ్రెసు ప్రతిష్టకు కళంకం, తెస్తారు. జైళ్ళలో సౌకర్యాలకోసం ఎన్నో పోరాటాలు నడిపిన కాంగ్రెసువాదులు అధికారంలో వుండగా ఖైదీలు, డిటెన్యూలు పోరాటం జరపవలసిన స్థితి రావడంకన్న అవమానం మరొకటి వుండదు. దేశభక్తులంతా వెంటనే కదిలి ఈ విషయంలో మంత్రివర్గంమీద వొత్తిడి తీసుకురావాలి.

ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీపై కుట్ర బయటపడింది

పారిస్, ఏప్రియల్ 4

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీపై సాయుధదాడి జరపాలన్న దురుద్దేశంతో ఏర్పడిన ఒక రహస్యసంస్థ బయటపడింది. ఈసంస్థ యొక్క ఆయుధాగారాన్ని ఫ్రెంచి పోలీసులు ఈవేళ పట్టుకున్నారు.

బాంబులను ప్రేలగొట్టడానికి కావలసిన పరికరాలు, అనేక మరతుపాకులు, పిస్తోళ్ళు ఈ అయుధాగారంలో దొరికాయి. అయుధాలతోపాటు కోట్లకొలది డబ్బుకూడా పట్టుబడింది. ఈ సంస్థకు చెందిన కొంతమంది ప్రముఖులు అరెస్టు అయ్యారు.

కమ్యూనిస్టు వ్యతిరేక ఒడుగుడాటు తేవడమే ఈ సంస్థ ఆశయంగా స్పష్టమయిందని ఫ్రెంచి ... ఈవేళ వ్యాఖ్యానించాయి.

(మూడవపేజీ తరువాయి)

ధాన్యం కొనుగోలు అఫీసు గ్రామంలో రైతులు 3 నెలలకు సరిపడు ధాన్యంమాత్రం వుంచుకోవాలనీ మిగిలినదంతా అమ్మాలనీ అన్నాడట. సాయుడు సరిపడు ధాన్యం అట్టేపెట్టి కాని మిగతా అమ్మరామని రైతులు. అఫీసరు పోలీసులను పిలిపించాడు. రిజర్వుపార్టీ 20 మందిని అరెస్టుచేశారు. రైతులు అరెస్టు చేసినవారిని విడుదలచేయాలని పట్టుపట్టారు. వెంటనే పోలీసులు లాఠీఛార్జిచేసి, తుపాకులు కాల్చారు. ఎంతమంది చనిపోయినదీ, గాయపడినదీ తెలియదు. పోలీసులు 67 గురిని అరెస్టుచేశారు.

మరునాడే నాసుక్ జిల్లా సబ్‌మాజిస్ట్రేట్ విచారణ చేసి ఒకరికి 11 మాసాలు, ముగ్గురికి 10 మాసాలు, మిగిలినవారికి 4 మాసాలు చొప్పున శిక్ష విధించారు.

పోలీసుల సాయంతో గ్రామంలోని ధాన్యం తరలించబడుతూంది.

Edited, Printed & Published by Karraoadda Rajagopala Rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE